క్లుప్తంగా

పశువైద్య శిబిరం



గీసుకొండ : మండలంలోని అనంతారం గ్రామంలో పశు సంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేశారు. మందులు పంపిణీ చేశారు. నట్టల నివారణ మందు, గాలికుంటు టీకా వేశారు. సర్పంచ్ ముక్కెన అశ్విని శిబిరాన్ని ప్రారంభించగా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వహణ అధికారి రఘుబాబు, ఏడీ డాక్టర్ ప్రకాశ్, ఏడీ డీఎల్ నాగమణి, వెటర్నరీ డాక్టర్లు శ్రీనివాస్, రామ్మోహన్, సతీష్, జేఈవో రజిత, సూపర్‌వైజర్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ పోర్ట్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం నోట్ బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు గంగిశెట్టి హరినాథ్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి క్లబ్ పాటు పడుతోందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి యార రవికుమార్, ప్రాజెక్టు చైర్మన్ పార్శి రవీందర్, హేమంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పనులు వేగవంతం చేయాలి



సంగెం : గృహలక్ష్మి పథకంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు కోరారు. మండలంలోని గవిచర్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన సందర్శించి పరిశీలించి మాట్లాడారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు డబ్బులు చెల్లిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమ, ఉపసర్పంచ్ చెన్నూరి యాకయ్య, పంచాయతీ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

పథకాన్ని వినియోగించుకోండి

పర్వతగిరి : గృహలక్ష్మి పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్ కోరారు. మండలంలోని ఇస్లావత్‌తండా పంచాయతీలోని మోత్య తండాలో గృహలక్ష్మి పథకం కింద మంజూరైన నూతన ఇళ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదలు లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీడియా నాయక్, అంగన్‌వాడీ వర్కర్ సరోజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే అరూరి రమేశ్‌పై విమర్శలు సరికాదు'

పర్వతగిరి : బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌పై కేఆర్.నాగరాజు విమర్శలు చేయడం సరికాదని గోరుగుట్టతండా సర్పంచ్ భానోతు వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే అనేక మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. ఎమ్మెల్యేపై విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతంగౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల మధు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, పార్టీ గోరుగుట్టతండా కమిటీ అధ్యక్షుడు దేవేందర్, కోశాధికారి దెబ్బట నరేష్, తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ బిల్లు తేదీని ప్రకటించాలి'

నర్సంపేట : ఈనెలలో జరగనున్న పార్లమెంటరీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టే తేదీని ప్రకటించాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కల్లెపల్లి ప్రణయ్‌దీప్, నియోజకవర్గ కోఇన్‌చార్జి తడుగుల విజయ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజేశేఖర్ అధ్యక్షతన శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల మహా దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రణయ్‌దీప్, విజయ్ మాట్లాడారు. ప్రస్తుత సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చొరవ చూపాలని ఆకాంక్షించారు. బిల్లు పెట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రమేష్, జిల్లా కార్యదర్శి కొలకనూరు నిరంజన్, ఇనుముల పూర్ణయ్య, బోయిన్ నారాయణ, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భరోసా లక్ష్యం

● నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నెక్కొండ : సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : రాజకీయాలకు అతీతంగా రైతులకు భరోసా ఇచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అకాల వర్షాలతో మండలంలో పంటలు నష్టపోయిన 6214 మంది రైతులకు ప్రభుత్వం రూ.6.27 కోట్ల పరిహారం అందించిందని చెప్పారు. వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో వట్టి వాగు నుంచి రైల్వే స్టేషన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపడతామని చెప్పారు. తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను ప్రిన్సిపాల్ కరుణ ఎమ్మెల్యేను కలిసి వివరించారు. కళాశాలను పట్టణంలో ఏర్పాటు చేసేలా, ఇతర సమస్యలు పరిష్కరించాలని చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ లావుడ్యా హరికిషన్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ప్రాధాన్యం

నర్సంపేట : మృతి చెందిన రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పలు కారణాలతో మృతి చెందిన 20 మంది రైతులకు సంబంధించి బాధిత కుటుంబాలకు మంజూరైన కోటి రూపాయల విలువైన రైతుబీమా చెక్కులను పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, క్లస్టర్ బాధ్యులు కంచెరకుంట శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాళ్లపెల్లి కేశమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె వైద్యం కోసం మంజూరు చేయించిన రూ.2.50 ను ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పథకాలు

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయ్‌చందర్‌రెడ్డి



మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

సంగెం : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలౌతున్నాయని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మొండ్రాయిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజనను దేశవ్యాప్తంగా అమలు చేస్తుండగా ప్రధాని మోదీకి పేరు రాకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయడం లేదన్నారు. పంటలు నష్టపోయిన పలువురు రైతులకు పరిహారం అందలేదన్నారు. గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు ఒకేసారి రూ.3 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పర్వతగిరి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల గ్రామ ఇన్‌చార్జ్‌లు మేడిశెట్టి రాములు, మహ్మద్ అలీ కోరారు. మండలంలోని వడ్లకొండలో సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, పట్టాపురం వెంకట్‌రాజ్ అధ్యక్షతన అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాములు, అలీ మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వల్లందాస్ రంగయ్య, కరిమిళ్ల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

రాయపర్తి : నైజాం విముక్త స్వాతంత్ర అమృత ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రావుల భాస్కర్‌రావు, పీఎస్ హెచ్‌ఎం పద్మావతి, ఉత్సవ సమితి అధ్యక్షుడు అనిల్‌కుమార్, సభ్యులు గడ్డం సురేందర్, మైస మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడాలి

ఖానాపురం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి పోరాడాలని సీపీఎం జిల్లా నాయకులు రంగయ్య కోరారు. మండలంలోని అశోక్‌నగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటంతో సంబంధం లేని రాజకీయ పార్టీలు వారసులమని గగ్గోలు పెడుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ చరిత్రను వక్రీకరించే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కమ్యూనిస్టులే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు సమ్మయ్య, సాయిలు, రాములు, రమేష్, ఉపసర్పంచ్ కుదురుపాక రాములు, తదితరులు పాల్గొన్నారు

మహిళల పాత్ర కీలకం

నర్సంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర కీలకంగా నిలిచిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సమైక్య ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షురాలు జన్ను జమున అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో రాగసుధ మాట్లాడారు. నాటి స్ఫూర్తితో మహిళలు పోరాడాలని కోరారు. సదస్సులో సంఘం జిల్లా, డివిజన్ నాయకులు నకినబోయిన భవాని, గణిపాక బిందు, అప్సర, స్వరూప, రాజమ్మ, రజిత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని 86 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను హనుమకొండలోని నివాసంలో శనివారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందుల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరగోని రాజ్‌కుమార్, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే అభివృద్ధి పనుల పూర్తి



మాట్లాడుతున్న అంగోతు అరుణ

వర్ధన్నపేట : మున్సిపాల్టీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, కమిషనర్ జోనా తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి చైర్‌పర్సన్ అరుణ అధ్యక్షత వహించారు. వార్డుల వారీగా చేపట్టిన పనులు, పెండింగ్‌లో ఉన్నవి గురించి చర్చించారు. డ్రైనేజీ, చెత్తను తరలించడం, పారిశుద్ధ్యం, తదితరాలపై నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే 15 బిల్లులకు సంబంధించిన అంశాలపై చర్చించి ఆమోదించారు. కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినాయకుడి మట్టి విగ్రహాలను పూజించాలి

చెన్నారావుపేట : వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి విగ్రహాలనే పూజించాలని ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్‌ఎం ఉమారాణి, సైన్స్ ఉపాధ్యాయులు బాలాజీరావు, సుందర్ కోరారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులచే మట్టి విగ్రహాలను తయారు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం హెచ్‌ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేస్తే నీటిలో నివసించే ప్రాణులు చనిపోతాయన్నారు. ఉత్తమ గణపతిని తయారు చేసిన విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు గొడుగు శ్రీనివాస్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొడుగు శ్రీనివాస్, కుంటపల్లి సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్వతగిరి : మండల కేంద్రంలోని విజ్‌డమ్ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. మట్టి విగ్రహాలను గ్రామంలో పంపిణీ చేశారు.

విమోచనాన్ని అధికారికంగా నిర్వహించాలి

నర్సంపేట : నేటి విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలో జాతీయ జెండాలతో ఆ పార్టీ నాయకులు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల పోరాటాలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడై నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడినట్టు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, రామాంజనేయులు, చిలువేరు రమేష్, మల్యాల సాంబమూర్తి, దుగ్యాల సమ్మయ్య, బీజేవైఎం కన్వీనర్ జూలూరి మనీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

● ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు



చీరెలు పంపిణీ చేస్తున్న ఉషా దయాకర్‌రావు

రాయపర్తి : మహిళల ఆర్థికాభివృద్ధే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధ్యేయమని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉష తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 300 మంది మహిళలకు శనివారం ఆమె డ్రెస్‌కోడ్ చీరెలు పంపిణీ చేసి మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గ మహిళల కోసం ప్రత్యేకంగా కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా మిషన్లు అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఎర్రబెల్లిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి పెద్దపీట

ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా శిక్షణ ఇప్పించేందుకు పెద్దపీట వేస్తున్నట్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన మేళాను ఆమె సందర్శించి యువకులకు డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పార్టీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నల్లబెల్లి : మాట్లాడుతున్న సర్పంచ్ మల్లమ్మ

నల్లబెల్లి : పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ వక్కల మల్లమ్మ అన్నారు. మండలంలోని నారక్కపేట రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషకాహారం, హ్యాండ్‌వాష్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నల్లబెల్లి, రుద్రగూడెం క్లస్టర్ సూపర్‌వైజర్లు ఝాన్సీరాణి, శామల దేవి, పోషణ అభియాన్ నర్సంపేట క్లస్టర్ సూపర్‌వైజర్ శ్రీలత, వార్డు సభ్యులు శారద, అంగన్‌వాడీ టీచర్లు వెంకట్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట, ధర్మతండా, అమృతండా, బోజేర్వు, పుల్లయ్యబోడు తండా, బోడరాములు తండాలో పరిధిలో సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, టీచర్లు ఇందిరరా, స్వర్ణలత, పుష్పలత, కవిత, సుజాత, రమా, సుగుణ, అమ్మాజీ, దేవి, మేరీ రాజ్యం, పాల్గొన్నారు.

నర్సంపేట : పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేసుకునే విధానం, హ్యాండ్ వాష్ ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వర్ధిల్లి సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, స్థానిక అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి, ఎండి.గౌసియా, ఆయా సునీత,పిల్లలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిలో సమన్వయం కీలకం

రాయపర్తి : మండలం అభివృద్ధి సాధించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నడుమ సమన్వయం కీలకమని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అంగన్‌వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని కొండాపురం సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సత్యవతి, విజయలక్ష్మి వివరాలు వెల్లడించారు. ఆహ్వానించేలా అంగన్‌వాడీలకు సూచిస్తామన్నారు. మామిడి, ఆయిల్‌పాం, కొబ్బరి తదితర మొక్కలను వ్యవసాయ క్షేత్రాల్లో నాటుకోవాలని ఏపీఓ కుమార్ తెలిపారు. మెయింటనెన్స్ వస్తుందని చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, ఎంపీడీఓ కిషన్, ఎంపీఓ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మంత్రికి ఆహ్వానం



పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించనున్న జానపద ప్రథమ మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు ఆహ్వాన పత్రిక శనివారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేందర్

పర్వతగిరి : బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన గూడ నరేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పట్టాపురం ఏకాంతంగౌడ్, ఏనుగల్ గ్రామ నాయకులు దామిశెట్టి నర్సింగం, కానిగంటి వీరేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించండి

రాయపర్తి : గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు కార్యకర్తలకు సూచించారు. వినాయక చవితి సందర్భంగా మండలంలోని గట్టికల్, మైలారం, దుబ్బతండా, జగన్నాథపల్లి, పానీష్‌తండా, వెంకటేశ్వరపల్లి గ్రామాల్లో కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, ఎంపీపీ అనిమిరెడ్డి, జెడ్పీటీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

రాయపర్తి : యువత రాజకీయాల్లోకి రావాలని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండలంలోని కొండూరు గ్రామంలో యువకులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

దివ్యాంగుడిని రక్షించిన పోలీసులు

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన దివ్యాంగుడు (మొర్రి బాధితుడు) మధుకర్ పింఛన్ రావడం లేదనే వేదనతో ఇంట్లో చేయి కోసుకుని ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు రక్షించారు. మధుకర్ చేయి కోసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ ఎస్సై మాధవ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి సెల్‌ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేశాడు. వెంటనే ఎస్సై మాధవ్ పోలీసు సిబ్బంది సుమన్, మహేందర్‌లకు సమాచారం అందించారు. లోకేషన్‌ను నర్సంపేట శివారులో గుర్తించి మధుకర్‌ను పోలీసులు రక్షించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆస్పత్రిలో వైద్యం చేయించారు. కుటుంబీకులకు అప్పగించారు.

జీపీ కార్యాలయంలో చోరీ

గీసుకొండ : మండలంలోని రాంపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం చోరీ జరిగింది. బీరువాలోని రూ.3,300లు నగదును ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీ కార్యాలయ తలుపులు తాళం తీసి ఉంటుండగా తెలిసిన వ్యక్తులే చోరీ చేసి ఉంటారని భావిస్తున్నారు.

అనుమతి తప్పనిసరి

చెన్నారావుపేట : గణపతి మండపాల ఏర్పాటు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై తోట మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా మండపాలు వేస్తే చర్యలు తప్పవని నిర్వాహకులకు స్పష్టం చేశారు.

ఓజోన్ పొర దినోత్సవం

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీఎస్ఎస్‌లో శనివారం ఓజోన్ పొర దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో మట్టి వినాయ విగ్రహాలను చేయించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడారు. ఓజోన్ పొరను రక్షించుకోవడానికి భూమిపై కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషారాణి, రాజు, లలిత్‌కుమార్, విజయ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట : ఏఐసీసీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ చేపట్టిన విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ తప్పెట రమేష్, ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కోరారు.

పరామర్శ

నర్సంపేట : పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గుర్ల అశోక్ (ఏజీపీ) ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. తొలుత అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, వెంకటనారాయణగౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, యువరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపహాడ్‌లో..

నల్లబెల్లి : మండలంలోని గుండ్లపహాడ్‌కు చెందిన మైనొద్దీన్, దురిశెట్టి రాజేశ్వరి, లెంకాలపల్లి శివారు కీసరి రాకేష్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న శనివారం పరామర్శించారు. తొలుత మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, నాయకులు మామిండ్ల మోహన్‌రెడ్డి, కొండోజు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

బుధరావుపేటలో

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన లింగయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి క్వింటా బియ్యం సాయంగా అందించారు.

ఎల్‌ఓసీ అందజేత

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండకు చెందిన మామిండ్ల స్రవంతి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో వైద్యం పొందుతుండగా మంజూరైన రూ.2.50 లక్షల లెటర్ ఆఫ్ కాన్సెంట్ (ఎల్‌ఓసీ)ను ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మ మహేష్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తశంశెట్టి రఘు, ఇన్‌చార్జి పట్టాపురం ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సోషల్ ఆడిట్

సంగెం : ఈజీఎస్‌లో చేపట్టిన పనులపై మండలంలో 14వ విడత సోషల్ ఆడిట్ శనివారం కొనసాగింది. 33 గ్రామపంచాయతీల పరిధిలో బృందాలు తనిఖీ చేస్తున్నాయి. ఈనెల 21 వరకు గ్రామాల్లో సోషల్ ఆడిట్, సభలు జరుగుతాయని, 22న ఓపెన్ ఫోరం నిర్వహిస్తామని జేఈ గణేష్ తెలిపారు.

హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయిలో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టిన పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్మాణ పనులను సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సబ్‌సెంటర్లు మంజూరు చేయించారని చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, ఎన్నారై శానబోయిన రాజుకుమార్, ఉపసర్పంచ్ తుమ్మలపెల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

వర్ధన్నపేట : ఈనెల 22న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కల్లు గీత కార్మికుల మహాధర్నా పోస్టర్‌ను మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు మెరుగు వీరస్వామి ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం వీరస్వామి మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు, బీసీ బంధు అందజేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు కార్మికులు హాజరుకావాలని కోరారు.